నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

శనివారం 14 అక్టోబర్ 2023 SATURDAY, OCTOBER 14, 2023 | WARANGAL HANUMAKONDA | పేజీలు PAGES : 16





హస్తానికి లక్ష్మయ్య రాంరాం

# బీసీలకు అన్యాయంపై పొన్నాల ఆవేదన

## కాంగ్రెస్‌లో బీసీలకు గుర్తింపు లేదని ఏఐసీసీ అధ్యక్షుడికి రెండు పేజీల లేఖ

- ఆ పార్టీతో నాలుగు దశాబ్దాల బంధానికి తెగదెంపులు
- భూములు, విల్లాలు ఇచ్చే వారికే టికెట్లు అంటూ మండిపాటు
- ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌లో కలవరం

*కాంగ్రెస్ పార్టీలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పన్నెండేళ్లు కీలక శాఖలకు మంత్రిగా.. తెలంగాణ ఆవిర్భా వం తర్వాత తొలి పీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన పొన్నాల.. ఆ పార్టీకి 'చెయ్యి'చ్చారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సార థ్యంలో రాష్ట్రంలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేస్తూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రెండు పేజీల లేఖ రాసి, హస్తం పార్టీతో ఉన్న సుమారు నాలుగు దశాబ్దాల బంధానికి శుక్రవారం తెగదెంపులు చేసుకున్నారు. 'సీనియర్లకు గౌరవం లేదు.. కనీసం మాట్లాడేందుకు కూడా అవకాశం లేదు.. సునీల్ కనుగోలుతో దొంగసర్వేలు చేయించి భూములు, విల్లాలు, కోట్లు ముట్టజెప్పే వారికే టికెట్లు ఇస్తున్న తీరు ఎంతో ఆవేదన కలిగించింది.. అందుకే కాంగ్రెస్‌ను వీడుతున్నా' అని ప్రకటించారు. ఈ పరిణామంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఒక్కసారిగా అయోమయం నెలకొనగా, ఆ పార్టీలో బీసీలకు గుర్తింపు లేదన్న విషయం మరోమారు బయటపడిందని 'హస్తం' నేతలే పేర్కొంటున్నారు.* - వరంగల్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

IV



బూత్ కన్వీనర్ల సమవేశంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బూత్ కన్వీనర్లు సమన్వయంతో ముందుకు సాగాలి
- పశ్చిమలో బీఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- హనుమకొండ స్నేహనగర్‌లో బూత్ కన్వీనర్లతో సమావేశం

12

# విధుల్లో చేరిన వరంగల్ సీపీ

- ఇన్‌చార్జి సీపీ డీసీపీ మురళీధర్ నుంచి బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిశోర్ ఝా
- రాచకొండ నుంచి బదిలీపై ఇక్కడికి..
- గతంలో ఉమ్మడి జిల్లా ఎస్పీగా విధులు

IV





వర్ధన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

# బీఆర్ఎస్ గెలుపు నల్లేరుపై నడకే..

- హ్యాట్రిక్ విజయమే మన లక్ష్యం
- ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిపై వివరించాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే అరూరి రమేశ్
- వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలులో ముఖ్య నాయకులతో సమావేశం

12



సభా సామగ్రిని సిద్ధం చేస్తున్న సిబ్బంది

# గులాబీ బాస్ రాక కోసం..

- సీఎం కేసీఆర్ సభకు చకచకా ఏర్పాట్లు
- 16న జనగామకు ముఖ్యమంత్రి
- ఉమ్మడి జిల్లాలో తొలి ప్రచార సభ ఇదే..
- ఇక్కడినుంచే క్యాంపెయిన్‌కు శ్రీకారం
- సిద్ధమవుతున్న సభా వేదిక, ప్రాంగణం
- పర్యవేక్షిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా

- మధ్య పేజీలో

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

- సీమాంధ్ర పాలనలో తెలంగాణ ప్రాంతం వెనుకబాటు
- స్వరాష్ట్రంలో సాగు, తాగు, కరెంట్ కష్టాలు తీర్చిన ముఖ్యమంత్రి
- కేసీఆర్‌ను మరోసారి సీఎంగా ఆశీర్వదించాలి : ఎమ్మెల్యే పెద్ది

5

# పూల జాతరకు వేళాయె..

- నేడు ఎంగిలిపూలతో మొదలు
- అంబరాన్నంటనున్న బతుకమ్మ ఉత్సవాలు
- తొమ్మిదిరోజుల పాటు వాకిళ్ల పూదోటలు
- సంబరాల్లో పల్లెపడుచులు

